# 29

# ప్రజలు, గుంటలు మరియు సూత్రములు

## (13:1-14)

హెబ్రీ పత్రిక ఒక గ్రంథమువలె ప్రారంభమయి, ఒక ప్రసంగం వలె కొనసాగి, ఒక పత్రికవలె ముగిస్తుందని మనం ఇంతకు ముందు నేర్చుకున్నాము.[1] 13వ అధ్యాయము ఈ గ్రంథమునకు "కొనసాగింపబడిన పుస్తకాంతమునకు వ్రాయబడిన గ్రంథసారం" అని Neil R. Lightfoot పేర్కొన్నాడు.[2] ఇక్కడ చిన్నచిన్న సూచనలు ఒకదాని తరువాత ఒకటి ఇయ్యబడడం మనం చూస్తున్నాము. ఈ పాఠములో అధ్యాయం యొక్క మొదటి భాగమును చూద్దాము. చివరి పాఠములో తరువాత భాగమును చూద్దాము.

### సహాయం చేయుటకు ప్రజలు (13:1–3)

(1) *సహోదరులకు*[3] *ప్రేమ అవసరం* (1 వ.). పరిశుద్ధులను గురించిన ప్రేమ గురించి గ్రంథకర్త ఇది వరకే తన పాఠకులను ప్రోత్సహించాడు (6:10), ఇప్పుడు ఆ ప్రేమలో *కొనసాగమని* వారిని కోరుతున్నాడు (చూడు 1 పేతురు 4:8; 2 యోహాను 5).

(2) *క్రొత్తవారికి ఆతిథ్యము అవసరము* (2 వ.). నేపథ్యాన్ని చూస్తే "క్రొత్తవారు" అంటే వారు ఇదివరకు ఎరిగియుండని క్రైస్తవ సోదరులు ఆతిథ్యము అనేది క్రైస్తవ కార్యములలో ఒకటి (రోమీయులకు 12:13; 1 పేతురు 4:9). ఆ రోజుల్లో ఆతిథ్యము అనేది తప్పనిసరిగా అనుసరించేదిగా ఉండేది. అనేకమంది మాంత్రికులు తాము నచ్చనిచోట ఉండాల్సి వచ్చేది. అనేకమంది క్రైస్తవులు పేదవారుగా ఉండేవారు. అయితే ఆతిథ్యము నియ్యువారిగానుంటే అనుకోని ఆశీర్వాదములు వచ్చేయని వాక్యం చెప్తుంది.

(3) *బాధనొందుచున్నవారికి కనికరం అవసరం* (3 వ.). క్రైస్తవులు తమ విశ్వాసమును బట్టి ఖైదు చేయబడి అనేక విధాలుగా హింసపొందియున్నారు. గతంలో ఈ పాఠకులు ఖైదులోనున్నవారికి కనికరము చూపారు (10:34). ఇప్పుడు వీరు వారి స్థానంలో బాధనొందుతున్న వారి స్థానంలోనుండి వారిని జ్ఞాపకము చేసుకొనుటకు కోరబడ్డారు. నిజమైన కనికరం కార్య రూపంలోనే వ్యక్తమవుతుంది (మత్తయి 25:36; యాకోబు 2:15, 16 చూడు).

### తప్పించవలసిన మోసకరమైన గుంటలు (13:4–6)[4]

(1) *వేశ్యా సాంగత్యము మరియు వ్యభిచారము* (4 వ.). "వ్యభిచారం" అనేది ఇదివరకే వివాహమైన వ్యక్తితో లైంగిక పాపమును జరిగించడమును సూచిస్తుంది. "వేశ్యాసాంగత్యము" అనేది ఇక్కడ అన్ని విధములైన లైంగిక పాపమును సూచిస్తుంది (ఉదాహరణకు, లేఖనానుసారం వివాహం కాని ఇద్దరు వ్యక్తుల మధ్య లైంగిక సంబంధం). అయితే వివాహ బంధంలోని లైంగిక సంబంధం అనేది "ఘనమైనదిగాను" (KJV) మరియు "నిష్కల్మషమైనదిగాను" వివరించబడింది. కాబట్టి వివాహసంబంధమునకు వేరుగానున్న ఏ

రకమైన లైంగిక సంబంధమూ అది పాపమే అన్నది ఇక్కడ ముక్తాయింపు నైతిక సంబంధాలు తక్కువగానున్న రోజుల్లో లైంగిక సంబంధం అనేది అన్యదేవతలకు సంబంధించి “ఆరాధనగా” పిలువబడుతున్న ఆ రోజుల్లో ఈ సూచన ఎంతో అవసరమైయుంది. అలాగే ఈ రోజుకి కూడాను ఈ వాక్యం ఎంతో అవసరమైయుంది.

(2) *ధనాపేక్ష మరియు అసంతృప్తి* (5, 6 వచనాలు). క్రైస్తవులు ధనాపేక్ష లేకుండగా, సంతృప్తి కలిగినవారైయుండాలని సూచించబడ్డారు. దేవుడు మనతో ఉంటానని వాగ్దానం చేశాడు. ఆయన మనతోనుంటే, మనం భయపడనక్కర్లేదు ఈ సూచన సర్వస్వం కోల్పోయిన మొదటి పాఠకులకు ఎంతో ఉపయుక్తమైనది. వారు క్రీస్తునకు నమ్మకస్థులైయుంటే, వారు భయపడనక్కర్లేదు అని సూచించబడుతున్నారు. ఈ సత్యం మనకు కూడ ఎంతో అవసరమైంది. ప్రత్యేకించి అన్ని ఉన్నాగాని, అసంతృప్తిలోనుండు వారికి!

## పాటించవలసిన సూత్రములు (13:7-14)

(1) *నమ్మకస్థులైన ఉపదేశకులను అనుసరించండి* (7 వ.). హెబ్రీ పత్రిక యొక్క మొదటి పాఠకులు, తమకు బోధించిన వారిని జ్ఞాపకముంచుకోవాలని సూచింపబడ్డారు (చూడు 2:1-4). అలాగే వారి దైవిక మాదిరిని అనుసరించుటకు సూచింపబడ్డారు. ఏది సాధ్యము అన్న దానిని గొప్పమాదిరి సూచిస్తుంది. ఈ క్రైస్తవులు నమ్మకస్థులుగా ఉండగలరు. ఎందుకంటే గతించినవారు ఇది సాధ్యమేనని నిరూపించారు.

(2) *అబద్ధ బోధనల చేత త్రిప్పివేయబడకుడి* (8, 9 వచనాలు). వారి పూర్వపు బోధకులనుండి వారు పొందిన బోధ మార్చబడలేదు ఎందుకంటే వారికి బోధ నందించిన యేసు దానిని మార్చలేదు (8 వ.). లోకంలో “నానా విధములైన అన్య బోధకులు” ఉన్నారు కాబట్టి వారు ఈ బోధను విడిచిపెట్టకూడదు (9ఎ వ.). ఈ “అన్య బోధలు” అంటే ఏమిటో మొదటి పాఠకులు ఎరిగియుంటారు. ఇక్కడ “భోజనమును” గురించిన ప్రస్తాపన ఉంది కాబట్టి బోధలు పాత నిబంధన ఆచారములకు సంబంధించినవని అర్థమవుతుంది. ఈ అన్య బోధలు ఏమైయున్నాయి అన్న విషయాన్ని ప్రక్కన పెడితే, వీరిలోనున్న అబద్ధబోధలు వారిని ఆశీర్వదించలేవు. అప్పటికీ ఎప్పటికీ క్రొత్త నిబంధన కృప మాత్రమే వారికి ఆశీర్వాదాన్ని కలుగజేస్తుంది.

ఈ నాటికి 8వ వచనమునకు ప్రత్యేక గుర్తింపు ఉంది: “పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ” ఈనాటికీ మనకు అన్వయిస్తుంది (యూదా 3). ఎందుకంటే యేసు గొప్ప సమకాలికుడు. మన గొప్ప ప్రధాన యాజకునినుండి మనకు *ఇప్పటికీ* సహాయం అందించబడుతుంది. అలాగే “అన్య బోధలు” - మనకు ఎంత మధురంగా *ఉన్నాగానీ*, వాటిచేత మనం కొట్టుకుని పోకుండా చూసుకోవాలి.

(3) *యేసును అనుసరించండి* (10-14 వచనాలు). యూదా మతం మరియు క్రైస్తవ్యంల మధ్యగల బేధమును చూపుతూ ఈ భాగంలోని చివరి ఐదు వచనాలలో పాత నిబంధన పదజాలం వాడబడింది.

*బలిపీఠము.* క్రైస్తవులకు ఒక బలిపీఠమున్నది. అది పాత నిబంధనలోనున్న వారికి లేదు (10 వ.). ఆ బలిపీఠము యేసు తన రక్తమును చిందించిన సిలువయే!

*శిబిరము.* యేసుని బలి శిబిరమునకు వెలుపట జరిగింది (11, 13 వచనాలు;

12 వ. చూడు). ఇశ్రాయేలీయులు అరణ్యములో తిరుగుతున్నప్పుడు వారు ఎక్కడ నివసించారో గుడారములు వేసుకున్నారో అదేవారి శిబిరము. యేసుని బలి శిబిరము వెలుపల జరిగింది కాబట్టి ప్రజలు ఆయన్ను చేరుటకు శిబిరము వెలుపలికి రావల్సి ఉంది (13ఎ వ.). శిబిరమును విడిచిపెట్టడమంటే యూదులు ఆచారములను విడిచిపెట్టడమే! యూదా మతంలో తమకు ఉన్న అనేక రకాల సంబంధములను యూదా క్రైస్తవులు తెంచుకోవాలి. శ్రమనొందిన యేసును (13బి వ.). వారు అనుసరించి, వారి శ్రమలు యోగ్యమైనవని ఎంచాలి. ఎందుకంటే, వారి కోసం పరలోక పట్టణం ఎదురు చూస్తూ ఉంది (14 వ.).

*పట్టణము.* మనము యాత్రికులమన్న విషయంలో మన వాక్యభాగం ముగించబడింది (13:14; 11:8–16 చూడు). 14వ వచనమును కంఠస్థంచేయమని మా తరగతి ఉపాధ్యాయుడు Neil R. Lightfoot మాకు చెప్పారు, "వీలయితే దాన్ని గోడపై వ్రాసియుంచుకోండి. ఈ వచనాన్ని మనం నమ్మితే అది మన జీవితంలో ఎంతటి మార్పును యిస్తుందో చూడండి! అది ప్రతి విషయాన్ని స్పష్టంగా చూపిస్తుంది. మనకు ఏది ప్రాముఖ్యంగా కనిపిస్తుందో మనలను ఆందోళనకు గురిచేస్తున్న విషయాలు చాలా అల్పమైనదిగా కనబడతాయి" అని అతడు పేర్కొన్నాడు. "ఉండబోవుచున్న పట్టణముకొరకు మనం ఎదురుచూస్తున్నాము" అని ఈ వచనం చెప్తుంది. "మరి మనం దేని కోసం ఎదురుచూస్తున్నాము?" అని ఆయన ప్రశ్నించాడు.[5]

---

సూచనలు

[1]Neil R. Lightfoot, *Jesus Christ Today* (Grand Rapids, Mich.: Baker Book House, 1976), 43. [2]Ibid., 245. [3]"సోదరులు" అనేది స్త్రీ పురుషులిద్దరినీ సూచిస్తుంది. [4]ఈ శీర్షికను దాగియున్న గంటలు అని కూడ అనవచ్చు. [5]Neil R. Lightfoot, ACU extension class on Hebrews taught in Fort Worth, Texas, 26 October 1985.